
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మే 2, 2025 | సంపుటి - 20 | సంచిక 210 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం



### కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక

న్యూఢిల్లీ : ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న 2లో



## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

### వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

### హాజరైన చిత్రరంగ ప్రముఖులు

భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు.

ముంబయి : ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గన్మెంట్ సమ్మిట్ - వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం మిగతా 2లో

## రాహుల్ గాంధీ ముందుచూపున్న నేత



### కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది

### మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్ : రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. 2లో

## కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

### మా అనుభవాన్ని ఉపయోగించుకోండి

### మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం

### రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు

### రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి

### పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి

### ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి

### మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు



*కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు.*

హైదరాబాద్ : ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరిం చామని, 95 వేల మంది ఎన్యూమ రేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబం ధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. 2లో


## సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

2

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

### ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం




2

న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది.

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు



### ప్రతిష్ఠాత్మక సమావేశానికి హాజరుకానున్న కెటిఆర్

హైదరాబాద్ : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్ఠాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. మిగతా 2లో

## బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

### పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. మిగతా 2లో





## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

### తెలంగాణలోనూ తూతూత మంత్రంగా సర్వే

### ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. 2లో

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

### వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



2

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

### మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి

### యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

### 175 నియోజకవర్గాల్లో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు

### నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం

నెల్లూరు : రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామిక వేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు-చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు. అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. మిగతా 2లో



# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు.

కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## సమ్మె ఆలోచన విరమించుకోండి

హైదరాబాద్ : ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు-ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం. పారిశ్రామిక రంగంలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమల్లో ఉత్పత్తుల మార్కెటింగ్ కు కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలను ఎవరూ బెదిరించకుండా చూసుకోవాలి. ఒక్కో పార్కుకు రూ.10-15 కోట్ల మేర నిధులు ఇస్తాం. వీటితో పాటు- ఐదు నుంచి పది ఎకరాలలో నానో పార్కులను కూడా ఏర్పాటు చేస్తాం. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా మారవచ్చు, అదే మా లక్ష్యం అని సీఎం అన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలి. మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. రాష్ట్ర రాజధాని ఏదంటే ప్రజలు మా అమరావతి అనే చెప్పుకోవాలి. రామయ్య పట్నం పోర్ట్ వద్ద పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దగదర్తిలో విమానాశ్రయ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుస్తాం. ఇలా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే నా ఆలోచన. ఆత్మకూరు నియోజకవర్గానికి సోమశిల నీటిని ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేసింది. అందువల్లే నెల్లూరులో పది స్థానాల్లోనూ టీడీపీని గెలిపించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆత్మకూరులో పెడతాం. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి, పేదల జీవితాల్లో మార్పు రావాలి. పెన్షన్లను కూడా పెంచాం, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను కూడా పెంచిన పార్టీ టీడీపీనే. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వనన్ని పింఛన్లను మన రాష్ట్రం ఇస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. ఇకపోతే ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా..నా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరు చెప్పుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. అలాగే వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్ఎఫ్‌సీలు,25 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దగదర్తిలో త్వరలోనే ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు,రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు వస్తాయన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఆనం, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## రాహుల్ గాంధీ ముందుచూపున్న నేత

రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిసైర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

## ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు

'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత



మహబూబ్‌నగర్ : ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియోలాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.


## భూభారతిపై విస్తృత అవగాహన

### పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

హైదరాబాద్ : భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

# ఫోన్‌కు దూరమైతే ప్రశాంతతకు చేరువ

ఇటీవల భారత్‌లో విడుదలైన సివిల్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తుల ఇంటర్వ్యూలను వార్తా పత్రికలలో చూసినపుడు చాలా మంది కూడా నా ఈ అత్యుత్తమ ర్యాంక్ రావడానికి ప్రధాన కారణం మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సాధించగలిగాను అనే వాక్యాలు నిజంగానే మొబైల్ ఫోన్ వాడితే అంత నష్టం జరుగుతుందా.. యువతను ఆలోచనలో పడేసినట్లు అయ్యింది. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవనశైలిలో తప్పనిసరిగా మారిపోయింది. సమాచారాన్ని సులభంగా పొందడానికి, ప్రపంచంతో అనుసంధానం కోసం, మన వృత్తిపరమైన పనులు నిర్వహించడానికి కూడా ఇది అవసరమైన సాధనమైంది. కానీ, అదే మొ బైల్ ఫోన్ మన మానసిక స్థిరత్వాన్ని, ఏకాగ్రతను, భావోద్వేగ నియంత్రణను మెల్లగా దెబ్బతీస్తోంది. నేటి ఆధునిక ప్రపంచంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా విజయం సాధించడంలో ఒక ముఖ్యమైన అంశం. మొబైల్ ఫోన్‌ను నియంత్రించడం ద్వారా మనం మన స్వీయ నియంత్రణను మెరుగుపరుచుకోవచ్చు. ఇది కేవలం చదువులకే కాదు, జీవితం మొత్తానికి కూడా మంచి మార్గనిర్దేశం అవుతుంది. ఏ రోజు కూడా మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సివిల్స్ లో మంచి ర్యాంక్ అనే వాక్యం, మానసిక స్థిరత్వం మరియు దీర్ఘకాలిక లక్ష్య సాధనానికి ఎంతటి ప్రాధాన్యం ఉన్నదీ స్పష్టం చేస్తుంది.సివిల్స్ పరీక్షలు వంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటే ఏకాగ్రత, పట్టుదల, నిర్ణయం తీసుకోవడంలో మెళకువలు చాలా అవసరం. విజయం సాధించడానికి సహనం మరియు నిబద్ధత చాలా ముఖ్యం. అలాంటి సందర్భంలో వరంగల్ కి చెందిన సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకుండా సివిల్స్ లో మంచి ర్యాంక్ సాధించారు. సివిల్ సర్వీసుల పరీక్షకు సిద్ధం అవ్వడానికి సమయం కేటాయించడం చాలా ముఖ్యం. ఫోన్ వాడకపోవడం వల్ల సమయం ఆదా అవుతుంది, ఆ సమయాన్ని చదవడానికి మరియు అభ్యసించడానికి ఉపయోగించవచ్చు. సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకపోవడం వల్ల తనలో ఉన్న మానసిక స్థితిని ఎంతగానో బలోపేతం చేసిందని చెప్పవచ్చు. మానసిక శాస్త్ర పరంగా, మొబైల్ ఫోన్ వాడకం ఎక్కువైతే డిజిటల్ డిపెండెన్సీ పెరిగి, ఏకాగ్రత లోపం ఏర్పడే



అవకాశం ఉంటుంది. ఇంటర్నెట్ నోటిఫికేషన్లు, సోషల్ మీడియా అప్డేట్లు మనలో ఓ నిరంతర అస్థిరతను, మనసులో వ్యాకులత ను పుట్టిస్తాయి. ఫలితంగా, దీర్ఘకాలికంగా చదువుపై సమగ్ర దృష్టి పెట్టడం కష్టమవుతుంది.కాగ్నిటివ్ సైకాలజీలో చెప్పినట్టు, మన మెదడు ఒక సమయంలో పరిమిత సమాచారం మాత్రమే ప్రాసెస్ చేయగలదు. మొబైల్ ఫోన్ వాడకం వల్ల మెసేజ్ లు, సోషల్ మీడియా ద్వారా మన లో ఉన్న ఏకాగ్రతను తగ్గిస్తుంది. ఇది వర్కింగ్ మెమొరీ లో గందరగోళాన్ని కలిగిస్తుంది, ఎక్కువ కాలం నేర్చుకోవాలనే ఆసక్తిని తగ్గిస్తుంది. మొబైల్ వాడకంతో చదివేటప్పుడు మధ్య మధ్యలో పదే పదే అటెన్షన్ కోల్పోవడం జరుగుతుంది. దీనినే మనం అటెన్షన్ రెసిడ్యూ అని పిలుస్తారు. ఒక పని నుండి మరొక పనికి మారినపుడు, మన మెదడు పూర్తిగా కొత్త పనిలో మునిగిపోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ వరుస మధ్యలో మొబైల్ చూసి తిరిగి చదువుకు వస్తే, కాన్సెంట్రేషన్ పెరుగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఎక్కువగా మొబైల్ వాడడం వల్ల మానసిక ఆందోళన, నిద్ర సరిగా రాకపోవడం, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, ఎక్కువ స్క్రీన్ టైం వాడే యువతలో మానసిక అసంతృప్తి స్థాయి ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.టైమ్ మేనేజ్మెంట్ లో అసమర్థత, ముఖ్యంగా నిర్దిష్ట లక్ష్యాలపై పనిచేసే సమయంలో మొబైల్ వాడకం వల్ల అనుకున్న సమయానికి లక్ష్యాన్ని చేరుకోకపోవడం జరుగుతుంది. చదువుకునే సమయానికి పూర్తిగా మొబైల్ దూరంగా ఉంచుకోవడం ద్వారా, అభ్యర్థి మనస్సు పూర్తిగా ఒకే పనిపై దృష్టిని పెట్టె సామర్థ్యాన్ని పొందుతాడు. ఇది నెమ్మదిగా ఫ్లో స్టేట్ లోకి ప్రవేశించేందుకు దోహదం చేస్తుంది. ఫ్లో స్టేట్ అనేది అత్యధిక శక్తి ఉత్పాదకతను, సృజనాత్మకతను మెదడుకు అందిస్తుంది.మొబైల్ వాడకాన్ని నియంత్రించడం (సెల్ఫ్ కంట్రోల్) వల్ల అ భ్యర్థి తన తాత్కాలిక సంతోషాన్ని నియంత్రించి, దీర్ఘ కాలిక లక్ష్యాలపై దృష్టిపెట్టే శక్తిని పెంపొందించుకుంటారు. ఇది శాశ్వత సంతోషాన్ని అందిస్తుంది అనే భావనకు సంబంధించినది మెరుగుపరచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది.మొబైల్ డిస్ట్రాక్షన్ల నుం చి దూరంగా ఉండడం, రోజువారీ పాఠ్యాంశాలను పూర్తి చేయడం ద్వారా అభ్యర్థిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నేను నా లక్ష్యాన్ని చేరుకోగలను అనే భావన పెరుగుతుంది. ఫోన్ వాడకం లేకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండ టం వల్ల ఒత్తిడి మరియు ఆందోళన తగ్గి ప్రత్యేకించి పరీక్షల సమయం లో పరీక్ష ఆందోళన తగ్గించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. మానసిక ఆరోగ్య పరంగా, తక్కువ మొబైల్ వాడకం మానసిక ప్రశాంతతను, భావోద్వేగ నియంత్రణను పెంచుతుంది. ఇది పరీక్ష స మయాల్లో ఒత్తిడిని తగ్గించి, ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడానికి దో హదం చేస్తుంది.

## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

### టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం

హైదరాబాద్ : తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరఫున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా గురువారం మరోమారు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. 'ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీ-జీపీఎస్సీని ఆదేశించారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు.

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

### 2వేలు తగ్గిన బంగారం ధర

హైదరాబాద్ : బగారం ధరల పెరుగుదలతో దాదాపు 15శాతంకొనుగోళ్లు పడిపోయాయని నివేదికలు వెల్లడించిన వేళ ధరలు దిగి వచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు- పేర్కొంటు-న్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు- తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లు-గా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

## తెలుగు చిత్రసీమ ఊపిరి పీల్చుకుంది

### హిట్-3 టీమ్‌ను అభినందించిన దిల్‌రాజ్

హైదరాబాద్ : 'హిట్ 3'తతో తెలుగు చిత్రపరిశ్రమ మళ్లీ ఊపిరి పీల్చుకుందని నిర్మాత దిల్ రాజు (ఉ శిష) అన్నారు. ఈ సినిమా విజయంలో భాగంగా చిత్రబృందం తాజాగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన పాల్గొన్నారు. టీమ్‌ను అభినందించారు. ఇది మరెంతగానో విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు చిత్రపరిశ్రమ ఈరోజు మళ్లీ ఊపిరి పీల్చుకుంది. గత నెలలో ఎన్నో చిత్రాలు విడుదలయ్యాయి. కానీ, ప్రేక్షకులు మాత్రం థియేటర్లకు అంతగా రాలేదు. సరైన చిత్రాలు లేక రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలాచోట్ల గత నెలలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూత పడ్డాయి. అలాంటి సమయంలో చిత్ర పరిశ్రమ మొత్తం 'హిట్ 3'పై నమ్మకం పెట్టు-కుంది. మూడు రోజుల క్రితం ఆన్‌లైన్ బుకింగ్స్ చూసి మేము ఎంతో ఆనందపడ్డాం. సినిమా చూసిన ప్రేక్షకులందరూ ఒకటే మాట చెబుతున్నారు. చివరి అరగంట అదిరిపోయిందంటు-న్నారు. కం-టె-ంట్ కొత్తగా ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని మరోసారి నిరూపితమైంది. ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో సినిమాలు తీసే బాధ్యత ఇకపై మాపై కూడా ఉందని దిల్ రాజు అన్నారు. తమ ప్రయాణం ఇప్పుడే మొదలైందని.. రానున్న రోజుల్లో తమ సినిమా మరెంతగానో ప్రేక్షకులకు చేరువ అవుతుందని నాని అన్నారు. తమ టీ-మ్‌ను అభినందిస్తూ చిత్రపరిశ్రమకు చెందిన వారి నుంచి ఎన్నో సందేశాలు వచ్చాయన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా యూఎస్ వెళ్తున్నానని రాగానే సెలబ్రేషన్స్ మొదలుపెడతామని చెప్పారు. ఈ సినిమాతో తనెంటో శైలేశ్ మరోసారి నిరూపించుకున్నారని నాని చెప్పారు. హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందిన చిత్రమే 'హిట్ 3'. ఇందులో నాని, శ్రీనిధి శెట్టి జంటగా నటించారు. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో నాని నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.

## మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

### విదేశాలకు పారిపోతుండగా రాజ్ కసిరెడ్డి పిఎ దిలీప్ అరెస్ట్

విజయవాడ : ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డితోపాటు మరో ఇద్దరిని ఇప్పటికే అరెస్టు చేశారు. వారంతా ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నిస్తుండగా.. దిలీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దిలీప్‌ను రాత్రికి విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. రాజ్ కసిరెడ్డి పీఏ వద్ద కీలక ఆధారాలు ఉన్నట్లు- సిట్ బృందాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తును సిట్ అధికారులు ముమ్మరం చేశారు. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డితో పాటు మరో కొందరిని ఇప్పటికే అరెస్టు చేశారు. అయితే గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా.. రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్ తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. గురువారం చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు- గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన కీలక సమాచారం దిలీప్ వద్ద ఉన్నట్లు- సిట్ బృందం భావిస్తోంది. గత కొన్ని రోజులుగా పోలీసుల ఎదుట హాజరుకాకుండా దిలీప్ తప్పించుకొని తిరుగు తున్నాడు. గురువారం దుబాయ్‌కి పారిపోయేందుకు చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్ లొకేషన్ ద్వారా అతడి కదలికలపై నిఘా పెట్టిన సిట్ బృందం.. చెన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించి అక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ సాయంత్రం విజయవాడకు తీసుకొచ్చే అవకాశం ఉంది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కెసిరెడ్డిని సీఐడీ కస్టడీకి అప్పగించేందుకు విజయవాడ కోర్టు అనుమతిచ్చింది. రేపటి నుంచి వారం రోజుల పాటు- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అతడిని విచారించేందుకు అంగీకరించింది. ఈ కేసులో కీలకంగా ఉన్న కసిరెడ్డిని విచారించేందుకు 10 రోజుల కస్టడీకి అప్పగించాలని సీఐడీ పిటిషన్ దాఖలు చేయగా.. వారం రోజులకు న్యాయస్థానం అనుమతిచ్చింది.

## రూ అఫ్జాపై రామ్‌దేవ్ వీడియో

### హైకోర్టు తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ : రూఅఫ్జాపై రామ్‌దేవ్ కొత్త వీడియో విడుదల చేయడంపై ఢిల్లీ హైకోర్టు గురువారం తీవ్రంగా స్పందించింది. అవమానకరమైన వ్యాఖ్యలతో రూఅఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించడం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ ప్రవర్తన ఆయన ఎవరి నియంత్రణలోనూ లేరని, తన సొంత ప్రపంచంలో నివసిస్తున్నారని ధృవీకరిస్తుందని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచవలసిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. హమ్‌దార్డ్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎటు-వంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు లేదా వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయని బన్సాల్ మండిపడ్డారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నెల ప్రారంభంలో పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేస్తూ.. రూఅఫ్జా నుండి వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్డ్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాం÷-రతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

### భారత్‌కు సంఘీభావం ప్రకటించిన మంత్రి

న్యూఢిల్లీ : భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఫోన్ ద్వారా మాట్లాడారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం యొక్క సంపూర్ణ మద్దతును ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## రైతులను వెంటాడుతున్న వానగండం

### పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు

### భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో మామిడి, బొప్పాయికి నష్టం

వరంగల్ : చెడగొట్టు వాన రైతులను వెంటాడుతోంది. ఇటీవల పలు జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మామడి పంటలు వానలకు దెబ్బతిన్నాయి. భూపాల్‌పల్లి జిల్లాలో పలు మండలాల్లో అకాల వర్షం మామిడి పంటను దెబ్బతీసింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాల వర్శాలతో బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. వర్శాలకు పంట నేలకూలింది. దాదాపు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కారేపల్లి మండలంలో ఇలా పంటలు దెబ్బతిన్నాయి. అలాగే పలు జిల్లాల్లో అక్కడక్కడా మరోమారు అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఇప్పటికే కురిసిన భారీ వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మళ్లీ బుధవారం సాయంత్రం పలు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు చాలా వడగళ్లు పడ్డాయి. పంటలు దెబ్బతినగా, కోసి ఆరబోసిన వడ్లు మరోసారి తడిశాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కోసి కొనుగోలు సెంటర్లు, రోడ్లపై ఆరబోసిన వడ్లు వరదల్లో కొట్టుకుపోయాయి.

## కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

### కెటిఆర్ మేడే శుభాకాంక్షలు

హైదరాబాద్ : కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శు భాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అప్పన్న సన్నిధిలో ప్రమాద ఘటన

### విచారణ చేపట్టిన త్రిసభ్య కమిటీ

విశాఖపట్నం : విశాఖ జిల్లా సింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం నియమించిన త్రిసభ్య విచారణ కమిటీ గురువారం ఇక్కడి ప్రమాద పరిస్థితులపై ఆరా తీసింది. మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షతన, ఈగల్ విభాగాధిపతి ఐజీ ఆకే రవికృష్ణ, జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వర రావు సభ్యులుగా కమిషన్‌ను నియమించారు. గురువారం ప్రమాద ఘటనను మరోసారి పరిశీలించిన కమిటీ బృందం.. రీటైనింగ్ వాల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగిందని తేల్చింది. క్వాలిటీ నిర్మాణం కాకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు- కనిపించిందని పేర్కొంది. ఉత్సవాల కోసం నిర్మాణాన్ని తాత్కాలిక పూర్తి చేశారన్నారు. గోడ నిర్మాణాన్ని ఈ నెల 16వ తేదీన ప్రారంభించి.. 26 వరకు చేపట్టినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లతో పాటూ దేవాదాయ అధికారులను విచారించినట్లు- మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. అలాగే జిల్లా అధికారులతో కూడ మాట్లాడినట్లు చెప్పారు. పూర్తి వాస్తవాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు- తెలిపారు.చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనలో మొత్తం ఏడుగురు భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే.

## జిఎస్టీ వసూళ్లలో రికార్డు

న్యూఢిల్లీ : జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ నెలలో రికార్డు సృష్టించాయి. గడిచిన నెలలో ప్రభుత్వానికి జీఎస్టీ వసూళ్లు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. మే 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్ నెలలో జీఎస్టీ రూపంలో రూ.2.37 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతకుముందు నెలలో అంటే మార్చిలో రూ.1.96 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గతేడాది ఏప్రిల్ నెలలో ప్రభుత్వం రూ.2.1 లక్షల కోట్లు- జీఎస్టీ కింద వసూలు చేసింది. వార్షిక వసూళ్ల స్పీడు 12.6 శాతంగా ఉండటం అంటే, 17 నెలల్లో ఇదే గరిష్ఠం. ఆర్థిక వ్యవస్థకు వినియోగం కూడా తోడవడంతో త్రైమాసిక వసూళ్లు 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ .5.75 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# జర్నలిస్టుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తా

## ◆ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి ( మే 01:** జర్నలిస్టుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంథని శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులతో పాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా విలువలతో కూడుకున్నదని అన్నారు. పాత్రికేయులు తమ వార్తలు సేకరణలో ఎంతో శ్రమిస్తారని అన్నారు. ఎలాంటి వివక్షలకు పావు లేకుండా పాత్రికేయులంతా కలిసిమెలిసి పనిచేయాలని కోరారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్లస్థలాలు అందజేశామని గుర్తు చేశారు. పాత్రికేయులకు సంక్షేమ పథకాల అమలు కోసం తప్పకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది. అదేవిధంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాసు కు పూలదండ వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పెద్ద పత్రికలు అనే తారతమ్యం లేకుండా సీనియర్ జూనియర్ అనే వివక్ష లేకుండా అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. మంత్రి డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ గురించి కొందరు దుష్ప్రచారం చేస్తూ హేళనగా మాట్లాడడం మానుకోవాలని హితో పలికారు. తమ ప్రెస్ క్లబ్ పై, తమ సభ్యులపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలని అన్నారు. పాత్రికేయులకు చిన్న, పెద్ద పత్రికల తారతమ్యం మేము ఉండదని విలువలతో కూడిన వార్తలు రాసినప్పుడే పాత్రికేయుడు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో తమకు అప్పగించిన బాధ్యతలను ఎంతో శ్రమకోర్చి కార్యక్రమం విజయవంతనికి కృషి చేసిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు జబ్బార్ ఖాన్, బొల్లవరం విజయనందారావ్ , గడిపల్లి అజయ్, కుమార్, కిషన్, మహావాది సతీష్ తూర్పాటి రాము, కాట వినయ్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజాసేవకే పునరంకితం

## ◆ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**తిమ్మాపూర్,మే 1** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, డాక్టర్ అనూరాధ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... ప్రజల చెంతకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటిస్తూ ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ప్రజల సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదని వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళ్లి అధికారుల సమక్షంలోనే ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఎమ్మెల్యే కవ్వంపెల్లి వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణనిచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..... ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొంటూ వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి ప్రత్యేక యాప్ ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామని యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ చేస్తూనే ప్రజల మద్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కవ్వంపల్లి కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రజలకు చేరువగా, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు.కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ మండలాద్యక్షులు బండారి రమేష్ గౌడ్,నందగిరి రవీంద్ర చారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కీస రత్నాకర్ రెడ్డి, గోపగోని బసవయ్య గౌడ్, బాస్కర్ రెడ్డి, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య, మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్, పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరత ఏఈ కార్తీక్, కాంగ్రెస్ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య, నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో 139వ మేడే దినోత్సవం



**రామగిరి 01:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కమాన్ పూర్మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించడంజరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతిమాట్లాడుతూ.. మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమని అనేకమంది కార్మికులబలిదానాల ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం చట్టం వచ్చిందని కార్మికుల సంక్షేమంకోసం చట్టాలు ఆవిర్భవించాయని అన్నారు.కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని లేబర్ కోడ్స్ ను రూపొందించిందని అన్నారు. దీనిని కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు 29 కార్మిక చట్టాన్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని కార్మిక వ్యతిరేకమైనదని అన్నారు. మేడే స్ఫూర్తితో మే 20 తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ టి కృష్ణకుమారి డి జయసుధ (అంగన్వాడి యూనియన్) ఎం కృష్ణవేణి (ఆశ వర్కర్) శారద , అంజలి, రాధా, కుమారి ,సరోజన, మనీ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ గా కే.విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**మానకొండూర్,మే 1 ,** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల నూతన తహసీల్దార్ గా కే.విజయ్ కుమార్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.గత రెండురోజుల క్రితం జిల్లాలో జరిగిన తహసీల్దార్ ల బదిలీల్లో ఇక్కడ పనిచేసిన బండి రాజేశ్వరి రామడుగు మండలానికి బదిలీ కాగా వారి స్థానంలో తిమ్మాపూర్ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కె.విజయ్ కుమార్ మానకొండూర్ కు బదిలీ పై వచ్చారు.ఈ సందర్భంగా కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని కావున ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తనను కలవవచ్చుని మండల ప్రజలకు సూచించారు.

## ప్రజా పాలనలో కార్మికులకు గౌరవం



**తొర్రూరు,మే** కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికులకు గౌరవం దక్కుతుందనికాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్లఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మే డే నుపురస్కరించుకొని కాంగ్రెస్ అనుబంధ కార్మిక విభాగం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గురువారండివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి గాంధీసెంటర్ రిక్షా కార్మికుడు రిక్షా కార్మికుడు స్వామి చేతుల మీదుగా మేడే జెండాను ఆవిష్కరించారు.అనంతరం పట్టణంలోని ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక్క కష్టజీవికి సమాజం రుణపడి ఉందని తెలిపారు.తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాది రాళ్లని తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని చెప్పారు. కార్మికులశ్రేయస్సు, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజేష్ నాయక్, చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న, రవి నాయక్, దొంగరి రేవతి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, నల్లపు రాజు,బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, వెన్నెం సోమిరెడ్డి, సహదేవ్,మహబూబ్ రెడ్డి, వెంకన్న యాదవ్, దేవేందర్ రెడ్డి, సోమారెడ్డి, జలీల్,రాజేష్ యాదవ్, సురేష్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, ప్రహ్లాద రావు, శీలం హరిత,వెలుగు మహేశ్వరి, లాక్య నాయక్, మహేందర్, పరశురాములు, గిరిధర్,రమేష్ నాయక్, అభిరామ్, చిన్న కోటయ్య,వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదాం

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్




**పెద్దపల్లి ప్రతినిధి మే 1 (** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేసందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మే డే జండాఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఇబ్బందుల గురిచేసేచట్టాలను తీసుకొచ్చి కార్మికులను బానిసరిగా మార్చి లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని, ఈ లేబర్ కోడ్ లరద్దు చెయ్యాలని సిపిఎం పార్టీగా దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేస్తామన్నారు. అన్ని రంగాలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, కనీస సౌకర్యాలు, కల్పించాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాలను కోరుతున్నామని, రాజ్యాంగంలో కార్మికులకు అనుకూలించే చట్టాలను రద్దు చేసే కార్యక్రమం బిజెపి ప్రభుత్వం చేస్తుందని, దీనివల్ల యజమానులకు లాభలు తెచ్చిపెట్టే విధంగా కార్మికులను బానిసలగా మార్చే విధంగాచట్టాలను మారుస్తుందని, అనేకమంది పోరాటాలు చేసి ప్రాణ త్యాగాల వల్ల ఎనిమిది గంటలపని విధానం సాధించి తెచ్చుకున్నాం, కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చేసి కార్మికులను బానిసలుగా మార్చే 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి చట్టాలను మారుస్తుందని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దుకు వ్యతిరేకంగా కార్మికులు ప్రజలందరూ కూడా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు హక్కులు కల్పించాలని ,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి ముత్యం రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్,అరికిల్ల రామలక్ష్మి,కుమ్మరి నవీన్ ఎండి కాజా, నరేష్ తిరుపతి ముస్తఫా, అశోక్తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



**పెద్దపల్లి ప్రతినిధి మే 1 (** మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలనిసిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గురువారం రోజున ప్రపంచ కార్మికులదినోత్సవం మేడే సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యం లో పెద్దపల్లి జిల్లాకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిపిఐ పార్టీ జిల్లాకార్యదర్శి తాండ్రా సదానందం హాజరై జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కార్మికులనుఉద్దేశించి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకుపిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలనిడిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలనుప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించిఅమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు.ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధికపని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కొడ్లను పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు.కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్ లో ఏజెన్సలను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రుట్ మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఉదయ్, ఆరెపల్లి మానస్ కుమార్, బండారి సదానందం ఆరెపల్లి మనోజ్, మాచర్ల లక్ష్మణ్, మాచర్ల శంకర్, జబీ, సలీమ్, అమాన్ వంశీ, అరుణ్, బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో సీనియర్ జర్నలిస్ట్ పెళ్లిరోజు వేడుకలు



**రామగిరి( 01:-** కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ పెళ్లిరోజువేడుకలు గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలోమంథనిలో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. పెళ్లిరోజు సందర్భంగాజబ్బార్ ఖాన్ కేక్ కట్ చేశారు. అనంతరం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు జబ్బార్ ఖాన్ కు పెళ్లిరోజు కేకు తినిపించి శుభాకాంక్షలుతెలియజేశారు. మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శి మోత్కూరి శ్రీనివాస్ మల్లేష్యాదవ్, ఉపాధ్యక్షుడు విజయ్, గడిపల్లి అజయ్ మహావాది సతీష్ తూర్పాటి రాము విజయ్తోపాటు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడువైనాల రాజు, నాయకులు ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్, చొప్పరి శేఖర్, కొత్త శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి( మే 01:** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పాగాల రసిత(558) శ్రీమంతుల లోహిత(557)లను ఐటి పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథనిలో గురువారం అభినందించారు. విద్యార్థినులు ఎంపిక చేసుకున్న కళాశాలలో చదివిస్తానని ఉన్నత విద్యనభ్యసించడానికి బలహీనవర్గాల పిల్లలకి ఎల్లప్పుడూ అండదండగా నిలుస్తానని భరోసా పేర్కొన్నారు.ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

# యుద్ధం నీడ తొలగితేనే శాంతి



భారతదేశంలో నక్సలిజాన్ని శాంతిభద్రతల సమస్యగా చూస్తున్న ప్రభుత్వాలు ఆయుధానికి ఆయుధంతోనే సమాధానం చెబుతామనే ధోరణిని అవలంభిస్తున్నాయి. అంతరాలు లేని సమాజాన్ని కాంక్షించే కమ్యునిస్టులు వర్గపోరాటమే గీటురాయిగా తమ ఆచరణను నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీగా మావోయిస్టు పార్టీ ఎంచుకున్న సాయుధ పంథా పాలకవర్గాలకు సంకటంగా మారింది. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కడమనేది నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని నమ్మే మావోయిస్టులు ప్రజల్ని విప్లవం భాగంచేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. అది నక్సల్బరీ నుంచి మొదలై ఇవాళ దండకారణ్యంలో నడుస్తున్న జనతన సర్కార్‌ల వరకు కనిపిస్తున్న ఆచరణ. కానీ అర్థ శతాబ్ధంపైబడిన ఆచరణలో విప్లవోద్యమం ఎన్నో ఎగుడుదిగుడులను చూడాల్సి వచ్చింది. అదే సమయంలో విప్లవోద్యమం అందించిన వర్గస్పృహతో దేశ అట్టడుగు ప్రజలు సాధించుకున్న విజయాలూ ఎన్నో ఉన్నాయి. దొరలు, భూస్వాములు, పెత్తందార్లు అకృత్యాలను ఎదిరించి నిలబడ్డారు. తెలంగాణలాంటి ప్రాంతాల్లో ప్రతి గ్రామం విప్లవోద్యమ ప్రభావంలోనే ఉండేదంటే నక్సలైట్లపట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని అర్థం చేసుకోవచ్చు. భూస్వాముల దోపిడీ మొదలు విద్య, వైద్యం, వ్యవసాయం, మద్య నిషేధంలాంటి ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో విప్లవోద్యమం కీలక పాత్ర పోషించింది. పేదలకు భూములు పంచడంతోపాటు వ్యవసాయం కోసం పెద్ద పెద్ద చెరువులను తవ్వించడం, పాఠశాలలు నిర్మించడంలాంటి ఎన్నో కార్యక్రమాలను విప్లవోద్యమం నిర్వహించింది. ప్రత్యామ్నాయ ప్రజా పాలన నిర్మితమవుతున్న దశలో ప్రభుత్వాలు విప్లవోద్యమంపై తీవ్ర నిర్భందాన్ని ప్రయోగించాయి. దీంతో విప్లవోద్యమ ప్రాంతాలు నిత్యం రక్తసిక్తమవుతూ తెలుగు నేల ఎర్రబారింది. కులాధిరిత భూస్వామ్యంపైనే కాదు, దేశ సంపదను లూటీ చేస్తున్న పెట్టుబడిపైనా విప్లవోద్యమం తమ పోరాటాన్ని ఎక్కుపెట్టింది. దేశ సహజ వనరులను కబ్జాచేయాలనుకుంటున్న కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా నిలబడింది. దీంతో ప్రజల సంపదను దోచుకోవాలనుకుంటున్న దోపిడీదొంగలకు విప్లవోద్యమ నిర్మూలన అనివార్యమైంది. అందుకు ప్రభుత్వాలు అండగా నిలవడంతో విప్లవోద్యమ నిర్మూలన కార్యక్రమం యుద్ధం స్థాయికి చేరింది. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి పీపుల్స్‌వార్ పార్టీ దండకారణ్యంలోకి ప్రవేశించింది. అక్కడ ఆదివాసీల్లో ఆదివాసీలుగా కలిసిపోయారు విప్లవకారులు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, జార?ండ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న దండకారణ్య ప్రాంతంలో అపారమైన ఖనిజ సపంద ఉంది. ఈ ఖనిజ సందపపై టాటా, జిందాల్, మిట్టల్, వేదాంతలాంటి బడా కార్పొరేట్ కంపెనీలు కన్నేశాయి. ఈ కార్పొరేట్ సంస్థల వనరుల దోపిడీకి వ్యతిరేకంగా దశాబ్దాలుగా ఆదివాసీలు పోరాడుతున్నారు. ఈ పోరాటానికి మావోయిస్టులు అండగా నిలవడంతో మావోయిస్టుల నిర్మూలన కోసం భారత ప్రభుత్వం పూనుకుంది. మావోయిస్టు ఏరివేత పేరుతో అడవి నుంచి ఆదివాసీలను గెంటివేసి కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ పరిచే వ్యూహంతో విప్లవోద్యమ నిర్మూలన కార్యక్రమాన్ని దశాబ్దాలుగా భారత ప్రభుత్వం అమలు చేస్తోంది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సాల్వాజుడుంలాంటి ప్రైవేటు సాయుధ ముఠాను రూపొందించి ఆదివాసీలకు వ్యతిరేకంగా ఆదివాసీలను నిలబెట్టే ప్రయత్నం చేసింది. తరువాతి కాలంలో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో విప్లవోద్య నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టింది. క్రమంగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ రెండోదశ, ఆపరేషన్ ప్రహార్, ఆపరేషన్ సమాధాన్ ఇలా ఎప్పటికప్పుడూ కొత్త వ్యూహాలతో విప్లవోద్యమంపై యుద్ధాన్ని కొనసాగిస్తోంది. కానీ ప్రజాబలంతో ప్రభుత్వ యుద్ధనీతిని ఎదిరించి విప్లవోద్యమం పురోగమిస్తూ ఉంది. ఈ నేపథ్యంలో గత జనవరిలో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది అంతిమ యుద్ధంగా ప్రకటించిన ప్రభుత్వం 2026 మార్చ్ నాటికి విప్లవోద్యమం పూర్తిగా అంతమవుతుందని ప్రకటించింది. అందుకోసం లక్షలాదిగా పారా మిలిటరీ బలగాలను ఉపయోగిస్తోంది. దండకారణ్యంలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక క్యాంపును ఏర్పాటు చేసి, ఆదివాసీ గ్రామాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. మావోయిస్టుల ఆనుపానులు కనిపెట్టేందుకు డ్రోన్‌లను ప్రయోగిస్తున్నారు. డ్రోన్‌ల ద్వారా, హెలికాప్టర్ల ద్వారా బాంబులు వదులుతూ దండకారణ్య ప్రాంతంలో యుద్ధవాతావరణాన్ని సృష్టించారు. తమ కాళ్లకింది నేలను కోల్పోవడానికి సిద్ధంగా లేని ఆదివాసీలను పట్టుకొని నక్సలైట్ల పేరుతో కాల్చిచంపుతుండడం పరిపాటిగా మారింది. గడిచిన నాలుగు నెలల వ్యవధిలోనే వందలాది మంది మావోయిస్టులు, ఆదివాసీలను హత్యచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తంగా ఈ వాతావరణం ప్రజాస్వామిక వాదుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ఆదివాసీల పాలిట ముప్పుగా పరిణమిస్తోందని హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నక్సలిజాన్ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యగా చూడాలని చాలాకాలంగా హక్కుల కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో స్వంత ప్రజలపైనే ప్రభుత్వం యుద్ధం చేయడం సరైందికాదని వాదిస్తున్నారు. అయినా ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కితగ్గేందుకు సిద్ధంగా లేకపోవడంతో సమస్య పరిష్కారానికి శాంతి చర్చల ప్రతిపాదనను ముందుంచారు. ప్రభుత్వం, మావోయిస్టులు చర్చలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హక్కుల సంస్థలు, ప్రజాస్వామికవాదుల ప్రతిపాదన నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తాము చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అందుకు తగిన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరింది. ఈ విషయంలో ఇటు చత్తీస్‌ఢ్ ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ సానుకూలంగా స్పందించడం లేదు. చర్చల ప్రస్తావన నడుస్తుండగానే తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై మావోయిస్టులు ఉన్నారనే అనుమానంతో దాదాపు 10వేల మందికిపైగా భద్రతాబలగాలను మోహరించింది ప్రభుత్వం. ఇది అతి పెద్ద ఆపరేషన్ అనీ, భారీ విషయాన్ని సాధిస్తామని తాజాగా చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు ప్రభుత్వంపై చర్చల కోసం ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆదివాసీ హననంగా పరిణమించిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది న్యాయమైన డిమాండ్. ఈ డిమాండ్‌కు ప్రజాతంత్రవాదులందరి మద్దతు అవసరం. ఆదివాసీ సమాజాన్ని కాపాడుకునేందుకు శాంతి చర్చలకు సిద్ధమవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి. నిజానికి శాంతి చర్చల ప్రస్తావన ఇప్పుడే తొలిసారి వినిపించడం లేదు. గడిచిన ఆరు దశాబ్దాల్లో అనేకసార్లు చర్చల పస్తవన తెరమీదికి వచ్చింది. కానీ, ఆచరణలోకి వచ్చింది మాత్రం 2004లోనే. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు విప్లవ పార్టీలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. నేరుగా విప్లవ పార్టీల ప్రతినిధులే ప్రభుత్వ పెద్దలతో పలు అంశాలపై చర్చించిన అనుభవం ఉంది. చర్చల నేపథ్యంలో దాదాపు ఆరు నెలల కాలం ఇరు పక్షాలు కాల్పుల విరమణ ప్రకటించాయి. చర్చల తరువాత ప్రభుత్వం వైపు నుంచి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినా కొంతకాలం పాటు క్షేత్రస్థాయిలో శాంతియుత వాతావరణం ఏర్పడడానికి అది దోహదపడింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న యుద్ధవాతారణం నేపథ్యంలో ప్రభుత్వం శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. శాంతి చర్చలు - గత అనుభవాలు : పౌర స్పందన వేదిక కృషితో 2001లో ప్రభుత్వం, సీపీఐ(ఎం-ఎల్) పీపుల్స్ వార్ పార్టీకి మధ్య చర్చల ప్రతిపాధన ముందుకు వచ్చింది. పీపుల్స్ వార్ తరుపున మధ్యవర్తులుగా వ్యవహరించేందుకు వరవరరావు, గద్దర్, కల్యాణరావు ముందుకు వచ్చారు. కానీ ఆ ప్రయత్నాలు ముందుకు సాగేలా



చంద్రబాబు ప్రభుత్వం చొరవచూపలేదు. ఈ నేపథ్యంలో 2004 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నక్సలైట్లతో చర్చల అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చింది. ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చర్చల అంశం తెరమీదకు వచ్చింది. పౌర స్పందన వేదికతో పాటు హక్కుల సంస్థలు, ప్రజాస్వామికవాదుల చొరవతో పీపుల్స్ వార్ పార్టీ చర్చలకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. సీపీఐ (ఎం- ఎల్) జనశక్తి పార్టీ కూడా చర్చలకు ముందుకు రావడంతో రెండు పార్టీలతో చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అయితే ఈ ప్రక్రియ అంత సులభంగా సాగలేదు. చర్చలకు రావాలంటే ముందే ఆయుధాలు వీడాలనే పీఠముడిని ముందు పెట్టింది ప్రభుత్వం. కానీ అందుకు విప్లవ పార్టీలు అంగీకరించలేదు. చర్చలకు సానుకూల వాతావరణం కల్పించడమంటే ఆయుధాలు వీడడం కాదని, తాత్కాలిక కాల్పుల విరమణ ద్వారా ఇరు పక్షాలు చర్చించుకునే అవకావం ఉంటుందని ప్రతిపాదించాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వంతో పాటు విప్లవ పార్టీలు కూడా కాల్పుల విరమణ ప్రకటించాయి. చర్చల తేదీలు, ఎజెండా అంశాలు, మధ్యవర్తులు ఇతరత్రా అంశాలపై జరిగిన పరస్పర సంప్రదింపుల తరువాత 2004 అక్టోబర్‌లో శాంతి చర్చలకు వచ్చేందుకు విప్లవ పార్టీలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వేదికగా సెప్టెంబర్ 30న నిజాం కాలేజ్ గ్రౌండ్స్‌లో పీపుల్స్ వార్, జనశక్తి పార్టీలు భారీ బహిరంగసభ నిర్వహించాయి. ఈ సభావేదిక నుంచే ప్రజల కోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించాయి. శాంతి, దున్నేవారికే భూమి లాంటి అంశాలను ఈ వేదిక నుంచి వినిపించాయి. శాంతి చర్చల్లో పాల్గొనేందుకు 2004 అక్టోబర్ 11న పీపుల్స్‌వార్ అప్పటి ఏపీ కార్యదర్శి రామకృష్ణ, ఏఓబి కార్యదర్శిగా సుధాకర్, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గణేశ్‌తో పాటు జనశక్తి రాష్ట్ర కార్యదర్శి అమర్, రాష్ట్రకమిటీ సభ్యుడు రియాజ్ నల్లమల నుంచి మైదానంలోకి వచ్చారు. ఐదుగురు నాయకులతో పాటు దాదాపు మంది పీపుల్స్ వార్ నుంచి 20మంది, జనశక్తి నుంచి 10మంది నక్సలైట్లు తమ నాయకులకు రక్షణగా వచ్చారు. అదేరోజు గుత్తికొండ బిలం వద్ద చారుమజుందార్ స్థూపావిష్కరణలో పాల్గొని అక్కడకు వచ్చిన వేలాది మందిని ఉద్దేశించి విప్లవ పార్టీ నేతలు ప్రసంగించారు. అది మొదలు మొదటి దశ చర్చలు ముగిసేనాటి వరకు నిత్యం వేలాది మంది విప్లవ పార్టీ నేతలకు కలిసేందుకు హైదరాబాద్‌కు వచ్చేవారు. హైదరాబాద్‌లోని మంజీరా గెస్ట్‌లో పీపుల్స్‌వార్, జనశక్తి పార్టీ ప్రతినిధులకు మకాం ఏర్పాటు చేశారు. వారిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు నిత్యం వందలాది మంది అక్కడకు వచ్చేవారు. కుటుంబ సమస్యలు మొదలు, భూ సమస్యలు, రాజకీయ సమస్యల వరకు ఇలా గుట్టలు గుట్టలుగా ఫిర్యాదులు వచ్చేవి. విప్లవ పార్టీ నేతల్ని కలిసిన ప్రజా సంఘాల నేతలు ప్రత్యేక తెలంగాణ, కుల సమస్య లాంటి అంశాలను చర్చించారు. 2004 అక్టోబర్ 13న మంజీరా గెస్ట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలోనే పీపుల్స్ వార్ ప్రతినిధులుగా హాజరైన రామకృష్ణ, సుధాకర్ సీపీఐ(ఎం- ఎల్ పీపుల్స్ వార్, ఎంసీసీ విలీనాన్ని గురించి ప్రకటించారు. తాము చర్చల్లో సీపీఐ (మావోయిస్టు) పార్టీ తరుపున పాల్గొంటున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 15 నుంచి 18 వరకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ప్రభుత్వ ప్రతినిధులు, విప్లవ పార్టీల నేతలు, మధ్యవర్తుల సమక్షంలో చర్చలు జరిగాయి. పీపుల్స్ వార్ నేతలు రామకృష్ణ, సుధాకర్, గణేశ్‌బీ జనశక్తి నేతలు అమర్ , రియాజ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరుపున మంత్రులు కె జానారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, కోనేరు రంగారావుతో పాటు కేకే, మర్రి శశిధర్ రెడ్డి, పురుషోత్తం రావులాంటి వారు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, నిరుపేదలకు భూమి పంపిణీ, ప్రపంచ బ్యాంకు విధానాలు, రాయలసీమ అభివృద్ధికి ప్యాకేజీ, మద్య నిషేదం ఇలా పలు అంశాలు చర్చకు ఉన్నప్పటికీ మొదటి దశలో భూసంస్కరణల మీదే ప్రధాన చర్చ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఆధీనంలో, ప్రైవేట్ యాజమాన్యాల ఆక్రమణల్లో కోటి 20 లక్షల ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని భూమిలేని దళిత కుటుంబాలకు మూడెకరాల చొప్పున పంపిణీ చేయాలని విప్లవ పార్టీలు ప్రతిపాదించాయి. అందుకోసం భూ కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించాయి. ప్రభుత్వం అందుకు అంగీకరించడంతో పాటు గాంధీ జయంతి సందర్భంగా మిగులు భూమి పంపణి ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. అందుకోసం అప్పటి ఉప ముఖ్యమంత్రి కోనేరు రంగారావు నేతృత్వంలో భూ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కానీ మొదటి దశ చర్చల తరువాత ప్రభుత్వం కాల్పుల విరమణను ఉల్లంఘించి ఏకపక్ష కాల్పులకు తెరతీసింది. 2005 జనవరి 8న కర్నూలులో లక్ష్మి ఎన్‌కౌంటర్‌తో మళ్లీ ఎన్‌కౌంటర్ల ప్రక్రియ ప్రారంభమైంది. జనవరి నెలలోనే వరంగల్‌లో జనక్తి నేత రాజిరెడ్డి, సిరిసిల్లలో నరేష్‌తో పాటు మరొకరిని కాల్చిచంపారు పోలీసులు. దీంతో అప్పటి వరకు కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్న విప్లవ పార్టీలు రెండో దశ చర్చలకు ప్రభుత్వం సిద్ధంగాలేదని అర్థం చేసుకున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ప్రభుత్వం జనశక్తి పార్టీ తరుపున చర్చల్లో పాల్గొన్న రియాజ్‌ను 2005 జూన్ 30న హైదరాబాద్‌లో పట్టుకొని మర్నాడు తెల్లవారుజామున కరీంనగర్‌లో కాల్చిచంపింది. శాంతి చర్చల ప్రతినిధినే చంపడంతో రెండోదశ చర్చల అంశం అక్కడితో సమసిపోయింది. తరువాత యూపీఏ అధికారంలో ఉన్న సమయంలో స్వామి అగ్నివేశ్ ద్వారా చర్చల ప్రస్తావన ముందుకు వచ్చినా, మావోయిస్టు పార్టీ అప్పటి అధికార ప్రతినిధి ఆజాద్ ఎన్‌కౌంటర్‌తో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇరవై ఏళ్ల తరువాత మళ్లీ చర్చల ప్రస్తావన సీరియస్‌గా ముందుకు వచ్చింది. దేశ వ్యాప్తంగా మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలనే డిమాండ్ వినిపిస్తోంది. తాజాగా పలు రాజకీయ పార్టీలు కూడా ఈ విషయంలో ముందుకువచ్చాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా మావోయిస్టులతో చర్చలు జరపాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎం- ఎల్) న్యూడెమోక్రసీ, మాస్‌లైన్, తెలంగాణ జన సమితి, రెవెల్యూషనరీ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా లాంటి రాజకీయ పార్టీలు ఈ డిమాండ్‌ను బలంగా వినిపిస్తున్నాయి. సాయుధపోరాటాన్ని నమ్మిన విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో రాజ్యాంగాన్ని నమ్మే ప్రభుత్వం అప్రజాస్వామిక పద్ధతులను అనుసరించడం హర్షనీయం కాదు. ఒక పక్షం కాల్పుల విరమణకు, చర్చలకు సిద్ధమతన్న తరువాత కూడా ఏకపక్షంగా దాడులు జరపడం తగదు. ప్రభుత్వ దూకుడు వెనక పెట్టుబడి ప్రయోజనాలు దాగిఉన్నాయనేది స్పష్టంగా అర్థమవుతోంది. కార్పొరేట్ సంస్థలకు దేశ వనరులను దోచిపెట్టేందుకు అడవిని నమ్ముకున్న ఆదివాసీలను, వారికి అండగా ఉన్న విప్లవోద్యమాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం కాలుదువ్వుతోంది. విప్లవోద్యమాన్ని నిర్మూలించడం ద్వారా శాంతి స్థాపిస్తామనే ప్రభుత్వ ప్రకటనలు అర్థరహితమైవి. కాల్పుల విరమణకు ముందస్తు షరతుగా ఆయుధాలు వీడలానే ప్రతిపాదన సరైంది కాదు. నిజానికి ప్రభుత్వ వైఖరి యుద్ధంలో చస్తారో, లేదంటే ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలుస్తారో తేల్చుకోండి అనేలా ఉంది. కానీ విప్లవకారులు సాయుధ పంథాను ఎంచుకోవడం వెనక ఉన్న మౌళిక అంశాలను చర్చించకుండానే ఆయుధాలు వీడమని అనడం అర్థరహితం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభత్వం కూడా ఇలాంటి ప్రతిపాదనను ముందుంచింది. కానీ చర్చల ప్రక్రియ ప్రారంభమవడానికి ముందు ఇరుపక్షాలు కాల్పుల విరమణ ప్రకటించి అడుగుముందుకు వేయాలనే అంశాన్ని మధ్యవర్తులు ప్రభుత్వానికి అర్థం చేయించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్థుత చర్చల ప్రక్రియను ముందుకు నడిపించాలి. అడవి మీద ఆధారపడి జీవించే లక్షలాది మంది ఆదివాసీలను హత్యచేసేందుకు జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ప్రజలంతా ముక్తకంఠంతో నినదించాలి. యుద్ధవాతావరణం తొలిగితేనే శాంతి చర్చలు సాధ్యమవుతాయని ప్రభుత్వం గుర్తించాలి.

**- ముసాఫిర్**

## కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి అర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్దంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదల యితేప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు.

# జర్నలిస్టుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తా

## ◆ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**రామగిరి (ది క్రైమ్ న్యూస్) మే 01:** జర్నలిస్టుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంథని శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులతో పాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా విలువలతో కూడుకున్నదని అన్నారు. పాత్రికేయులు తమ వార్తలు సేకరణలో ఎంతో శ్రమిస్తారని అన్నారు. ఎలాంటి వివక్షలకు పావు లేకుండా పాత్రికేయులంతా కలిసిమెలిసి పనిచేయాలని కోరారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్లస్థలాలు అందజేశామని గుర్తు చేశారు. పాత్రికేయులకు సంక్షేమ పథకాల అమలు కోసం తప్పకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది. అదేవిధంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాసు కు పూలదండ వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరీ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న పెద్ద పత్రికలు అనే తారతమ్యం లేకుండా సీనియర్ జూనియర్ అనే వివక్ష లేకుండా అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. మంత్రి డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ గురించి కొందరు దుష్ప్రచారం చేస్తూ హేళనగా మాట్లాడడం మానుకోవాలని హితో పలికారు. తమ ప్రెస్ క్లబ్ పై, తమ సభ్యులపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలని అన్నారు. పాత్రికేయులకు చిన్న, పెద్ద పత్రికల తారతమ్యం మేము ఉండదని విలువలతో కూడిన వార్తలు రాసినప్పుడే పాత్రికేయుడు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో తమకు అప్పగించిన బాధ్యతలను ఎంతో శ్రమకోర్చి కార్యక్రమం విజయవంతనికి కృషి చేసిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు జబ్బార్ ఖాన్, బొల్లవరం విజయనందారావ్ , గడిపల్లి అజయ్, కుమార్, కిషన్, మహావాది సతీష్ తూర్పాటి రాము, కాట వినయ్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజాసేవకే పునరంకితం

## ◆ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**తిమ్మాపూర్,మే 1,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, డాక్టర్ అనూరాధ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... ప్రజల చెంతకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటిస్తూ ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ప్రజల సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదని వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళ్లి అధికారుల సమక్షంలోనే ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఎమ్మెల్యే కవ్వంపెల్లి వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణనిచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..... ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొంటూ వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి ప్రత్యేక యాప్ ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామని యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ చేస్తూనే ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కవ్వంపల్లి కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రజలకు చేరువగా, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ మండలాధ్యక్షులు బండారి రమేష్ గౌడ్,నందగిరి రవీంద్ర చారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కీస రత్నాకర్ రెడ్డి, గోపగోని బసవయ్య గౌడ్, బాస్కర్ రెడ్డి, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య, మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్, పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరత ఏఈ కార్తీక్, కాంగ్రెస్ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య, నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో 139వ మేడే దినోత్సవం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మే 01:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ.. మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమని అనేకమంది కార్మికుల బలిదానాల ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం చట్టం వచ్చిందని కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు ఆవిర్భవించాయని అన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని లేబర్ కోడ్స్ ను రూపొందించిందని అన్నారు. దీనిని కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు 29 కార్మిక చట్టాన్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని కార్మిక వ్యతిరేకమైనదని అన్నారు. మేడే స్ఫూర్తితో మే 20 తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ టి కృష్ణకుమారి డి జయసుధ (అంగన్వాడి యూనియన్) ఎం కృష్ణవేణి (ఆశ వర్కర్) శారద , అంజలి, రాధా, కుమారి ,సరోజన, మనీ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ గా కే.విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**మానకొండూర్,మే 1 ,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల నూతన తహసీల్దార్ గా కే.విజయ్ కుమార్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గత రెండురోజుల క్రితం జిల్లాలో జరిగిన తహసీల్దార్ ల బదిలీల్లో ఇక్కడ పనిచేసిన బండి రాజేశ్వరి రామడుగు మండలానికి బదిలీ కాగా వారి స్థానంలో తిమ్మాపూర్ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కె.విజయ్ కుమార్ మానకొండూర్ కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని కావున ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తనను కలవవచ్చుని మండల ప్రజలకు సూచించారు.

## ప్రజా పాలనలో కార్మికులకు గౌరవం




**తొర్రూరు,మే 1 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికులకు గౌరవం దక్కుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మే డే ను పురస్కరించుకొని కాంగ్రెస్ అనుబంధ కార్మిక విభాగం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ రిక్షా కార్మికుడు రిక్షా కార్మికుడు స్వామి చేతుల మీదుగా మేడే జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక్క కష్టజీవికి సమాజం రుణపడి ఉందని తెలిపారు. తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహెూన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాది రాళ్లని తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజేష్ నాయక్, చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న, రవి నాయక్, దొంగరి రేవతి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, నల్లపు రాజు,బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, వెన్నెం సోమిరెడ్డి, సహదేవ్,మహబూబ్ రెడ్డి, వెంకన్న యాదవ్, దేవేందర్ రెడ్డి, సోమారెడ్డి, జలీల్,రాజేష్ యాదవ్, సురేష్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, ప్రహ్లాద రావు, శీలం హరిత,వెలుగు మహేశ్వరి, లాక్య నాయక్, మహేందర్, పరశురాములు, గిరిధర్,రమేష్ నాయక్, అభిరామ్, చిన్న కోటయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదాం

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్**




**పెద్దపల్లి ప్రతినిధి మే 1 (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మే డే జండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఇబ్బందుల గురిచేసే చట్టాలను తీసుకొచ్చి కార్మికులను బానిసరిగా మార్చి లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని, ఈ లేబర్ కోడ్ లరద్దు చెయ్యాలని సిపిఎం పార్టీగా దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేస్తామన్నారు. అన్ని రంగాలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, కనీస సౌకర్యాలు, కల్పించాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాలను కోరుతున్నామని, రాజ్యాంగంలో కార్మికులకు అనుకూలించే చట్టాలను రద్దు చేసే కార్యక్రమం బిజెపి ప్రభుత్వం చేస్తుందని, దీనివల్ల యజమానులకు లాభలు తెచ్చిపెట్టే విధంగా కార్మికులను బానిసలగా మార్చే విధంగా చట్టాలను మారుస్తుందని, అనేకమంది పోరాటాలు చేసి ప్రాణ త్యాగాల వల్ల ఎనిమిది గంటల పని విధానం సాధించి తెచ్చుకున్నాం, కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చేసి కార్మికులను బానిసలుగా మార్చే 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి చట్టాలను మారుస్తుందని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దుకు వ్యతిరేకంగా కార్మికులు ప్రజలందరూ కూడా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు హక్కులు కల్పించాలని ,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి ముత్యం రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్,అరికిల్ల రామలక్ష్మి,కుమ్మరి నవీన్ ఎండి కాజా, నరేష్ తిరుపతి ముస్తఫా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**




**పెద్దపల్లి ప్రతినిధి మే 1 (ది క్రైమ్ న్యూస్):** మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గురువారం రోజున ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యం లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్రా సదానందం హాజరై జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కొద్లను పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్ లో ఏజెన్సలను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రుట్ మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఉదయ్, ఆరెపల్లి మానస్ కుమార్, బండారి సదానందం ఆరెపల్లి మనోజ్, మాచర్ల లక్ష్మణ్, మాచర్ల శంకర్, జబీ, సలీమ్, అమాన్ వంశీ, అరుణ్, బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో సీనియర్ జర్నలిస్ట్ పెళ్లిరోజు వేడుకలు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మే 01:-** కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ పెళ్లిరోజు వేడుకలు గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో మంథనిలో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. పెళ్లిరోజు సందర్భంగా జబ్బార్ ఖాన్ కేక్ కట్ చేశారు. అనంతరం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జబ్బార్ ఖాన్ కు పెళ్లిరోజు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శి మోత్కూరి శ్రీనివాస్ మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు విజయ్, గడిపల్లి అజయ్ మహావాది సతీష్ తూర్పాటి రాము విజయ్ తోపాటు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, నాయకులు ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్, చొప్పరి శేఖర్, కొత్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) మే 01:** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పాగాల రసిత(558) శ్రీమంతుల లోహిత(557)లను ఐటి పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథనిలో గురువారం అభినందించారు. విద్యార్థినులు ఎంపిక చేసుకున్న కళాశాలలో చదివిస్తానని ఉన్నత విద్యనభ్యసించడానికి బలహీనవర్గాల పిల్లలకి ఎల్లప్పుడూ అండదండగా నిలుస్తానని భరోసా పేర్కొన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

## పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రతిభ

### - జిల్లా టాపర్ నిలిచిన పాఠశాల విద్యార్థిని నవ తేజస్విని

### - 100 శాతం ఫలితాలతో సత్తా చాటిన పాఠశాల





**తొర్రూరు,మే 1 (ది** పదో తరగతి ఫలితాల్లో స్థానిక లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విశేష విజయాన్ని నమోదు చేసింది. పాఠశాల విద్యార్థిని మహంకాళి నవ తేజస్విని 588 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచింది. ఎండి షాహిన్ 576, ఎల్. రేవంత్ 575, బి. మమత 575, ఎస్. కార్తీక్ 570 మార్కులు సాధించి సత్తా చాటారు. 100 శాతం ఫలితాలతో తిరుగులేని పాఠశాలగా లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ రికార్డ్ సృష్టించింది. మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్ష రాయగా దానిలో 18 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు సాధించగా, 58 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. 588 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచిన నవ తేజస్విని ని పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక మార్కులతో పాఠశాల అత్యుత్తమంగా నిలవడంతో స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, డైరెక్టర్లు ఎర్ర సంపత్, నాగిరెడ్డి, సునీత, ఉపాధ్యాయులు ఓం ప్రకాష్, మురళీకృష్ణ, యాకూబ్, సైదులు, భాస్కర్, రమేష్, మధు, రామ్మూర్తి, శ్రీహరి,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

### - ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి



**తొర్రూరు,మే 1 ది** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చెర్లపాలెంగ్రామంలో 139 వ మే డే ఉత్సవాలు తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్మికుల హక్కుల సాధనకు చిహ్నంగా ప్రతియేటా మే 1న జరుపుకునే మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి హాజరై ఆయన సమక్షంలో సంఘం అధ్యక్షుడు పెద్దబోయిన వీర స్వాములు జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల హక్కులు, సంక్షేమంపై చైర్మన్ తిరుపతిరెడ్డి ప్రసంగిస్తూ, కార్మికులే ఈ దేశ అభివృద్ధికి మౌలిక శక్తి, వారి కష్టానికి తగిన గౌరవం లభించాల్సిందే,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది. మా తరఫున కూడా మేము అన్ని విధాలుగా సహాయంగా ఉంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని రాబోయే రోజుల్లో తాపీ మేస్త్రుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘం కార్యదర్శి ధర్మారపు వెంకన్న, బిక్షం, రమేష్, మల్లయ్య, ఎల్లయ్యతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.


## జనగణన, కులగణన దేశ చట్టంలో ఒక చారిత్రాత్మక విజయం

### - బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్



**గన్నేరువరం,మే 1,(** కరీంనగర్ జిల్లా గన్నేరువరం బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్ రెండవ కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణను కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని ప్రకటించడంతో భారతదేశ పౌరుల్లో నూతన ఉత్సాహం నిండుకుందని పేర్కొంటూ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగణనతోపాటు కులగణనను ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి గురువారం ఖానాపూర్ లోని విశ్రాంతి భవనంలో బిజెపి నాయకులు కృతజ్ఞత తెలియజేస్తూ దేశ ప్రజలంతా జనగణన కులగణన ప్రక్రియను స్వీకరిస్తూ ప్రతి ఒక్కరూ దీని గురించి చర్చించుకోవాలని భారతదేశ చట్టంలో ఇదొక అత్యంత చారిత్రాత్మక విజయంగా పేర్కొంటూ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కులగణన పేరుమీద రాజకీయాలు చేస్తూ వచ్చిందే తప్ప ఏనాడు కూడా కులగణన చేయలేదని కానీ నరేంద్రమోడీ కులగణన చేస్తామని హామీ ఇచ్చారని 2011లో జరిగిన జనగనన మళ్లీ 2021లో జరగాల్సి ఉండగా కరోనాతో దేశమంతా అతలాకుతలమవుతున్న పరిస్థితి కారణంగా దీనిని ముందుకు తీసుకు వెళ్ళలేదని కావున కేబినెట్ సమావేశంలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని జనగణనతో పాటు కులగణను కూడా చేస్తామని ప్రకటించారని కావున దీనికి బిజెపి పార్టీ తరపున నాయకులందరు సంతోషం వ్యక్తం చేస్తూ అభివృద్ధి అంటేనే నరేంద్రమోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం అభివృద్ధి అంటేనే భారత ప్రభుత్వం దీనికి ప్రజలందరూ కులసంఘాల ప్రజలందరూ మద్దతుగా నిలిచి భారత ప్రభుత్వానికి ప్రభుత్వ చట్టాలకు అండగా ఉండాలని తిప్పర్తి నికేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**ముత్తారం.మే.01.(** ముత్తారంమండలంలోనివరిధాన్యం కొనుగోలుకేంద్రాలను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు పరిశీలించారు. అనంతరంముత్తారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఆకాలవర్షాల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయాలనిసూచించారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే పంపించే ఏర్పాట్లు చేయాలనిఅన్నారు. రైతులకొనుగోలుకేంద్రాల్లోఅన్నివసతులను కల్పించాలని ఇన్చార్జిలకు తెలిపారు. ఈసమావేశంలో ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, డీటీ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

### ● రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది మే 01:-** అర్హులైనప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ఇవ్వడంజరుగుతుందని అలాగే మంథని నియోజక వర్గ ప్రజలు నాకు సేవ చేసే భాగ్యం కల్పించారు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి నూతన గుడి యొక్క బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ [illegible] యాదవ్, [illegible] రాజు, [illegible] జయ్య, [illegible] పాల్గొన్నారు. గ్యారంటీలు పక్కా గా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల కొరకు రుణమాఫీ చేయడం జరిగిందని అలాగే మద్దతు ధర ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. అలాగే నాగారం గ్రామంలో కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఐకెపి వరి కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించడం జరుగుతుందని అన్నారు. గోదావరిఖని పెద్దపల్లి వెళ్లే బస్సు చాలా రోజుల క్రితం బంద్ చేయడం జరిగిందని దాన్ని మల్ల పునరుద్ధరించాలని మంత్రిని కోరగా బస్సు నాగారం వచ్చేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం సన్నబియ్యం ఇవ్వడం జరుగుతోందని స్పష్టం చేశారు పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజలు నష్టపోయారని అన్నారు. అలాగే ప్రతి ఊరికి సుమారు 10 ఇందిరమ్మ గృహాలు అర్హులకు ఇవ్వడం జరుగుతుందని శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్

# మేడే సంబరాల వెనుక అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలు దాగి ఉన్నాయ్

### - సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి



**తిమ్మాపూర్,మే 1, (** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, పోలంపల్లి, మొగిలిపాలెం, పర్లపల్లి, మల్లాపూర్, ఇంద్రనగర్, నుస్తులాపూర్, నల్లగొండతో పాటు మరికొన్ని గ్రామాల్లో గురువారం 139వ మే డే సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఏఐటీయూసీ జెండా ఎగురవేశారు. అనంతరం బోయిని తిరుపతి మాట్లాడుతూ.. మండలంలో తిమ్మాపూర్, పోలంపల్లి, మొగిలి పాలెం, పర్లపల్లి, మల్లాపూర్, ఇంద్రనగర్, నుస్తులాపూర్, నల్లగొండతో పాటు మరికొన్ని గ్రామాల్లో సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు ఏఐటీయూసీ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలంపల్లిలో బోయిని తిరుపతి మాట్లాడుతూ..... 1886 మే 1న అమెరికా లోని చికాగో నగరంలో కార్మికుల రక్తంలో నుండి ఉద్భవించిన ఎర్రజెండా ప్రపంచంలో అనేక వర్గాల పోరాటాలతో తన అస్తిత్వాన్ని చాటుకున్నదని,దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి ఫ్యాక్టరీలలోని కార్మికులకు పనికి సమాన వేతనం ఇవ్వకుండా పని గంటలు పెంచారని కార్మికులు ధర్నా చేసి నిరసన తెలిపే హక్కులను కూడా కార్మిక చట్టం నుంచి తొలగించారని ఇలా కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి జీవితాలతో ఆడుకుంటూ మళ్లీ పని దినాలను ఎక్కువ పని దినాలుగా మారుస్తూ కొత్త చట్టాలు రావడంతో కార్మిక లోకం ఆగ్రహానికి గురై పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించి కార్మికులకు రక్షణ కలిగే వరకు పోరాటాలు నిర్వహిస్తారని బోయిని తిరుపతి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు మర్రి కొమురయ్య, సాయిల తిరుపతి, సారంగపాణి, కాంతాల తిరుపతిరెడ్డి, సూరం మల్లేశం, సదానందం టిఆర్ఎస్ నాయకులు పాశం అశోక్ రెడ్డి, ఎలుకపెల్లి పరుశరాములు, గంగిపల్లి శంకర్, పొన్నం కనకయ్య, సిపిఐ నాయకులు సదానందం, గంగిపల్లి శంకర్, పొన్నం కనకయ్య, సిపిఐ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి ఐక్యతకు ప్రతిరూపం మేడే ఉత్సవాలు



**రామగిరి( మే 01:** సింగరేణి కార్మికుల ఉమ్మడి ఐక్యతకు ప్రతిరూపం మేడే ఉత్సవాలు అని గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ-త్రీ, ఓసి-వన్లో ఐక్యతతో కార్మికుల మేడే సంబరాలు నిర్వహించుకున్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సింగరేణి ఆర్జీ-త్రీ, ఓసీ-వన్ సైట్ ఆఫీసులో కార్మికులు ఐక్యతతో సంతోషంగా 139వ మేడే సంబరాలు జరుపుకున్నారు. అందరు యూనియన్ నాయకులు ఒకే వేదిక ద్వారా ఐక్యతచాటారు. ఐఎన్టియూసి, ఏఐటీయూసీ, టీబీజీకేయఎస్, హెచ్ఎంఎస్, సిఐటియు తదితర యూనియన్ నాయకులందరూ కలిసి వారి జెండా గద్దెల వద్ద ఎర్రజెండా ఎగురవేసి కార్మికుల ఉమ్మడి ఐక్యతను చాటారు. అన్ని యూనియన్ జెండాలు ఎగురవేసి నాయకులందరూ కలిసి కార్మికులతో కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి మేడే సంబరాల కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వైవి రావు, డిటి రావు, మల్లేష్ యాదవ్, ఐఎన్టియూసి నాయకులు జి.వెంకటస్వామి, టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి సాంబయ్య, సిఐటియు నాయకులు దొమ్మటి కొమురయ్య, హెచ్ఎంఎస్ నాయకులు బొడిగం మల్లారెడ్డి, ఇస్మాయిల్, తదితర నాయకులతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. 1886 సంవత్సరంలో చికాగో నగరంలో జరిగిన సంఘటన గుర్తు చేసుకొని తమ హక్కుల కోసం పోరాడిన కార్మికులకు జోహార్లు అర్పించారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకుంటూ, రక్షణతో పని చేస్తూ, ఎప్పటికప్పుడు తమ విధులలో ఇబ్బందులను, సౌకర్యాలను ఐక్యతతో కూడి యాజమాన్యానికి కార్మిక నాయకుల ద్వారా తెలియపరుస్తూ పరిష్కరించుకోవాలని, ఈ విషయంలో ఓసి-వన్ గనిలోని అన్ని యూనియన్లు ఐక్యతతో కూడి యాజమాన్యం చేసిన కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పి కొట్టిన అనేక సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి, మామిడి సాంబయ్య, రాజన్న, సలీం చంద్రశేఖర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సబ్బని వెంకట్





**జమ్మికుంట మే 1 (ది** ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ "జెన్ ప్యాక్ట్" గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని సింగపూర్, బోర్నపల్లి, హుజురాబాద్ పట్టణంలోని పలు కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఇటీవల పలు కారణాల రీత్యా మృతి చెందిన వారి ఫ్యామిలీస్ ను కలిసి వారిలో మనోధైర్యాన్ని నింపారు. సింగపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ రాకేష్ తల్లి మృతిచెందగా, ఆ కుటుంబాన్ని కలిశారు. బోర్నపల్లికి చెందిన జీవన్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యానికి సంబంధించి సాయంపై హామీ ఇచ్చారు.

## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) మే 01:-** మే డే సందర్భంగా రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయము నందు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఉద్యమ పథకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు సాధించవలసిన సమస్యలు చాలా ఉన్నాయి. వాటి కోసం నిరంతరం కార్మికులందరం ఐకమత్యంగా పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పని దినం కోసం గతంలో శ్రామికులు పోరాడిన దానికి చిహ్నంగానే మనం మే డే జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, కొయ్యడ సంపత్, వెంగళ రాములు, జంగిలి తిరుపతి, తన్నీరు విష్ణువర్ధన్, ప్రభాకర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వెల్మజాలలో ఘనంగా మేడే సంబురాలు





**గుండాల మే01:(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు మేడే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇ కార్యక్రమంలో భాగంగా సామజిక వ్యక్త పురుషోత్తంను శాలువాతో సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ. కష్టాన్నే నమ్ముకొని శ్రమించే ప్రతి కార్మికునికి మేడే శుభాకాంక్షలు తెలుపుతూ. ఉపాధి హామీ పథకం పేదవారికి వరం అని కాబట్టి ఉపాధి హామీ పథకం లో కూలీలు సరైన అవగాహన కలిగి ఉండాలి అని చెప్పారు. కూలీలు లేబర్ కార్డును కలిగి ఉండాలని, ఎవరైనా బాలలతో పని చేపించిన పనికి పంపిన చట్ట రీత్యా నేరం, కావున కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా సమస్యలు వస్తే 1098కు పోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో సంధ్యారాణి, లత, మాధవి, ఉపేంద్ర, మహేశ్వరి, కావ్యశ్రీ, చేంద్రయ, యాదిరెడ్డి, కొండయా, బాలరాజు లింగయ్య, సుశీల, నరేందర్, రేణుక, రాజు, నిర్మల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



# ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్


టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు-కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం-టె-÷-టంల్గ÷న్మెట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే -టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయుడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.

# సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం

## మూవీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేక పోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు- జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టు-బడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్-టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.






## సైతాన్ ప్రమోషన్స్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా జ్యోతిక.. ఫొటోలు, వీడియో వైరల్

స్టార్ యాక్టర్లు అజయ్ దేవ్‌గన్, ఆర్ మాధవన్, జ్యోతిక లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం సైతాన్ (%ాష్ట్రుుఙ్ఖుఅ%). వికాస్ బెహల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకొచ్చింది. విడుదలైన అన్ని థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్ విడుదల చేశారు. కాగా సైతాన్ ప్రమోషనల్ ఈవెంట్‌లో జ్యోతిక బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెరుపులు మెరిసింది. మరోవైపు సూర్య కూడా బ్లాక్ ప్యాంట్, టీ షర్టులో సందడి చేస్తూ.. కెమెరాకు ఫోజులి చ్చాడు. ఈ ఫొటోలు, వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వెకేషన్ కోసం మారుమూల గ్రామానికి వెళ్లిన అజయ్ దేవగన్ కుటుంబం, మాధవన్, బ్లాక్ మ్యాజిక్ అంశాల చుట్టూ తిరిగే కథాంశంతో తెరకెక్కింది.. జియో స్టూడియోస్ సమర్పణలో అజయ్ దేవగన్, జ్యోతి దేశ్‌పాండే, అభిషేక్ పాఠక్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. గుజరాతీ హారర్ థ్రిల్లర్ 'వష్' రీమేక్‌గా వచ్చి మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తుంది.



# హిట్-3లో నాని నట విశ్వరూపం

## చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం

తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ. మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు-, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్థంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు. చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు. అర్జున్ సర్కార్ పాత్రలో ఆయన ఒదిగిన తీరు, గాఢతతో కూడిన ఆయన నటన, పోరాట ఘట్టాలు ఈ సినిమాకి హైలైట్. కథానాయిక శ్రీనిధి శెట్టి పాత్రలోనూ బలం ఉంది. ప్రతినాయకుడిగా ప్రతీక్ బబ్బర్ నటన మెప్పించినా, విలనిజం హీరోకి సవాల్ విసిరేలా ఉండదు. సముద్రఖని, కోమలి ప్రసాద్ అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. పతాక సన్నివేశాల్లో పలువురు నటుల మెరుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ.



# శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

## మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు

టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సిన్మాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తిక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం.చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటాం. మేమంతా ఓ కుటుంబంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com